# అసిస్టెంట్ పోలీస్ కమిషనర్ వారి కార్యాలయము, సెంట్రల్ డివిజన్, ఎన్.టి.ఆర్. జిల్లా, విజయవాడ.

పత్రికా ప్రకటన. తేదీ. 29-07-2025.

## సెంట్రల్ డివిజన్ పరిధిలో అనుమతులు లేకుండా చిట్టీలు నిర్వహిస్తున్న వారికి కౌన్సిలింగ్

ఎన్.టి.ఆర్ జిల్లా పోలీసు కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్. వారి అదేశాల మేరకు ఇన్ ఛార్జ్ డి.సి.పి.శ్రీమతి కె.జి.వి.సరిత ఐ.పి.ఎస్.గారి పర్యవేక్షణలో సెంట్రల్ ఎ.సి.పి. శ్రీ కె.దామోదర్ గారి ఆధ్వర్యంలో సెంట్రల్ డివిజన్ పరిధి అయిన గుణదల, మాచవరం మరియు పటమట పోలీస్ స్టేషన్ల పరిధిలలో అనధికారంగా చిట్టీలను (నివహిస్తున్న వారిని పిలిపించి మాచవరం పోలీస్ స్టేషన్ పరిధిలోని స్కై హోటల్ నందు కౌన్సిలింగ్ చేయడం జరిగింది.

ఈ సందర్భంగా ఏ.సి.పి.గారు మాట్లాడుతూ.... అనుమతి లేని ప్రైవేటు చిట్స్ ను కొనసాగిస్తే జరిగే దుష్పరిణామాల గురించి అవగాహనకల్పించడం జరిగింది. అదే విధంగా అనుమతి లేని చిట్టి లు నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, అటువంటి చిట్టిలు నిర్వహించాకుడదని, అటువంటి అనధికారికంగా చిట్టీలను నిర్వహించే వ్యక్తులు ఎవరైనా ఉంటె సమాచారం తెలియపరచవలసినదిగా తెలియచేసినారు.

ఈ కార్యక్రమంలో సెంట్రల్ ఎ.సి.పి. శ్రీ కె.దామోదర్ గారితో పాటు పటమట ఇన్స్పెక్టర్ శ్రీ పవన్ కిషోర్ గారు, మాచవరం ఇన్స్పెక్టర్ శ్రీ సి.హెచ్ ప్రకాష్ గారు, గుణదల ఇన్స్పెక్టర్ వి.శ్రీనివాస్ గారు, సుమారు 100 మంది అనధికారికంగా చిట్టీలను నిర్వహించే వ్యక్తులు పాల్గొన్నారు.

ప్రతి రోజు ప్రత్యేక డ్రంక్ అండ్ డ్రైవ్ కార్యక్రమాలు నిర్వహించి పట్టుబడిన వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుంది. కాబట్టి వాహన చోదకులు ట్రాఫిక్ నియమ నిబంధనలు, మోటార్ వాహన చట్టాలను పాటిస్తూ సురక్షితంగా ప్రయాణం చేయాలని పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్. తెలియజేయటం జరిగింది.

★ ★ ★